MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 11 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

**మాగంటి కుటుంబానికి అండగా నిలవాలి**

**కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇండ్లు కూల్చేందుకు లైసెన్స్ ఇచ్చినట్లే..**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**రహ్మత్‌నగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశంలో దిశానిర్దేశం**

బంజారాహిల్స్, సెప్టెంబర్ 10: జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని, ఉప ఎన్నికలో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పేదల ఇండ్లను కూల్చేసేందుకు ప్రభుత్వానికి లైసెన్స్ ఇచ్చినట్లేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని



## ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలి

**- మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** దేశానికి బావిభారత పౌరులను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మణికొండ ఈడబ్ల్యుఎస్ మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుళల కోసం వ్యాసరచన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు ఆయన చేతుల మీదుగా బమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ కౌన్సిలర్ మీనాముత్యాలు, నాయకులు మహమ్మద్ బషీర్, పెంటారెడ్డి, చారి., పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామస్థాయి అధికారులు వస్తున్నారు..

## రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణకు ప్రభుత్వ చర్యలు

## గ్రామ పరిపాలనా అధికారుల(జీపీవో)కు నియామక పత్రాలు

## హైదరాబాద్‌లో అందించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

## రెవెన్యూ సమస్యల పరిష్కారంలో వీరే కీలకం

గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రెవెన్యూ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా గ్రామ పరిపాలన అధికారుల (జీపీవో) నియామక ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. జీపీవోలకు నియామక పత్రాలు అందించేందుకు ఈ నెల 5న ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. జిల్లాలో జీపీవోలుగా ఎంపికైన వారంతా హై దరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నుంచి నియామక పత్రాలు అందుకోనున్నారు. రెవెన్యూశాఖలో గ్రామస్థాయిలో కీలకంగా ఉన్న వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసింది. గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులను(వీఆర్ఏ) వారి అర్హతలబట్టి వివిధ శాఖ ల్లో సర్దుబాటు చేసింది. జిల్లాలో గతంలో మొ త్తం 161మంది వీఆర్వోలు, 600మందికి వరకు వీఆర్ఏలు పనిచేసేవారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వీఆర్వో, వీఆర్‌లను ఇతర శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లుగా సర్దుబాటు చేశారు.

ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలులేని వారు ప్రస్తు తం చాలా మంది వీఆర్ఏలు ఇప్పటికీ తహసీల్దార్ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి జీతభత్యాలను కూడా ప్రభుత్వం నిలిపివేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామ పాలనాధికారుల(జీపీవో) పోస్టులను కొత్తగా ఏర్పాటు చేసి రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంది. పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలకు జీపీవోలుగా అవకాశం కల్పించేందుకు నిర్ణయించి అర్హత పరీక్ష ద్వారా ఎంపిక చేసింది. గతంలో వీఆర్ఏ, వీఆర్వోలుగా పనిచేసిన వారికి ప్రాధాన్యమిస్తూ నే, డిగ్రీ, ఐదేళ్ల సర్వీసుతో ఇంటర్ ఉత్తీర్ణతను అర్హతగా నిర్ణయించింది. జీపీవోల ఎంపికకు రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించింది. 2024 మే నెల 27న జరిగిన పరీక్షకు 151మంది దరఖాస్తు చేసుకోగా, 139మంది హాజరయ్యా రు. 2024జూలైలో జరిగిన పరీక్షకు 34 మంది హాజరయ్యారు. జిల్లాలోని మొత్తం 301 రెవెన్యూ గ్రామాలను 310 క్లస్టర్లుగా అధికారులను విభజించారు. ప్రస్తుతం జిల్లా నుంచి 153 మంది జీపీవోలుగా ఎంపికయ్యారు. మిగతా ప్రాంతాల్లో రెవెన్యూశాఖలోని ఉద్యోగుల తో సర్దుబాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.



## రోడ్లు గతుకులమయంగా మారిన అభివృద్ధి పరచరా..?

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ల పూర్తిగా అధ్వానంగా, శిధిలావస్థకు చేరుకోని ప్రమాదభరితంగా మారాయని బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా బుధవారం మై హోమ్ కూడలి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్ఎంసి ప్లాంట్ మూలాన రహదారి మొత్తంగా దెబ్బతిన్నదనీ, ఈ విషయంలో పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ఎంసీ ప్లాంట్ మూలానా వాతావరణ కాలుష్యం వలన పిల్లలు, వయోజనులు అనారోగ్యం పాలవడం నానా అవస్తలు పడడం, పాఠశాల విద్యార్థుల బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్ని విషయాలు సవిరంగా పెద్ద పెద్ద రాజకీయ నాయకులకు తెలిపి సహకారాన్ని అందించిమని ప్రాధేయ పడడం జరిగిందని లాభం లేకుండాపోయిందన్నారు. ప్రజా సంక్షేమ కోరి స్థానిక సంస్థ ది సిటిజన్స్ కౌన్సిల్ జోక్యం చేసుకోని హైకోర్టును ఆశ్రయించడం వలన ఎట్టకేలకు కోర్టు తీర్పు ననుసరించి సదరు ఆర్ఎంసి ప్లాంట్‌ను మూసివేయడం జరిగిందన్నారు. ఈ ప్లాంట్ మూసి వేసిన కూడా వారి నిర్వాకం వలన దెబ్బతిన్న రహదరాఇ మాత్రం అలాగే ఉన్నదని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులకు తెలిపితే ఈ రహదారి గండిపేట క్యాండుట్ కాలువకు అనుసంధానంగా ఉన్నదని సదరు అధికారులకు తెలిపి వారి అనుమతి కోసం వేచి చూస్తున్నామని అనుమతి రాగానే రహదారి మరమ్మత్తులు చేపడతామని మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. నిజనిర్ధారణగా ఈ రహదారి గండిపేట క్యాండుట్ కాలువకు అనుసంధానంగా ఉన్న మాట వాస్తవంగా కాగా మరి గతంలో బందోబస్తుగా వేసిన సిమెంట్ కాంక్రిట్ రోడ్డుకు అనుమతి ఉన్నదా..? ఉన్నట్లయితే మళ్లి ఇప్పుడు మరమ్మత్తులు చేయడానికి అనుమతి అవసరమా..? లేక ప్రజలను మభ్యపెట్టడానకిఇ అనుమతి అవసరమని అధికారులు కాకమ్మ కథలు చెబుతున్నారా.? అసలుకు గతంలో అనుమతి గైకొన్నారా..? లేదా అన్ని విషయాలు సవివరంగా మున్సిపల్ అధికారులు ప్రజలకు తెలియపరచ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజాసొమ్ము దుర్వినియోగం కావడానికి కారణమైన రహదారి దెబ్బతినడానికి సంబంధించిన ఆర్ఎంసి ప్లాంట్ యజమాన్యం పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ముఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, గోరుకంటి విఠల్, బొడ్డు శ్రీధర్, మహ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబురావు, మహేందర్, తిరుపతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజవర్గం రహ్మత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటూ ఎన్నికల్లో ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతలు.. ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత హైడ్రా పేరుతో ఇండ్లను కూలగొడుతూ పేదల ఉసురు తీస్తోందన్నారు. %కూకట్‌పల్లి నియోజకవర్గంలో బుచ్చమ్మ అనే మహిళ ఇంటిని కూల్చేస్తామంటూ హైడ్రా అధికారులు నోటీసులు అంటిస్తే ఆమె గుండె ఆగి చనిపోయిందని గుర్తు చేశారు. బోరబండలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సర్దార్ ఇంటిని స్థానిక నేతల ఒత్తిడితో జీహెచ్ఎంసీ అధికారులు కూల్చేస్తే తట్టుకోలేక సర్దార్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. డబ్బున్న పెద్దవారి జోలికి వెళ్లని హైడ్రా.. పేదలు నివాసం ఉంటున్న బస్తీలకు, కాలనీల్లోకి వచ్చి ఇండ్లను కూల్చేస్తోందని, చెరువులో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి కట్టిన ఇంటిని కూల్చేసే దమ్ము హైడ్రాకు ఉందా అంటూ ప్రశ్నించారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏ మాత్రం పొరపాటు చేసినా మూడేండ్ల పాటు గోసపడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమన్నారు. మాగంటి గోపీనాథ్ ప్రతి క్షణం ప్రజల కోసమే ఆలోచించేవారని, ప్రజలకు బహుమతులు ఇవ్వడం%ొ% పెద్ద పెద్ద కార్యక్రమాలు నిర్వహించడం చేస్తుండేవారని.. అయితే మాగంటి గోపీనాథ్ తన కష్టాలు ఏనాడూ బయటకు చెప్పేవారు కాదన్నారు. ఆయన ఆరోగ్యం బాగాలేని విషయాన్ని కూడా చెప్పలేదని, అనుకోకుండా ఏఐజీ ఆస్పత్రికి వెళ్లినప్పుడు అక్కడ చికిత్స పొందుతున్న విషయం తెలిసిందన్నారు. మాగంటి గోపీనాథ్ మరణం తర్వాత ఆయన ఉంటున్న ఇంటిని చూస్తే చాలా బాధవేసిందని, నిరంతరం ప్రజల కోసమే పనిచేసిన మాగంటి ఇల్లు చిన్నదని, ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాల్సి ఉందని, కొడుకు చిన్నవాడని రాజకీయాల్లో ఉండి



పెద్దగా సంపాదించుకున్నదేమీ లేదని మాగంటి చనిపోయిన తర్వాత అర్థమైందన్నారు. కష్టాల్లో ప్రజలకు అండగా ఉన్న మాగంటి గోపీనాథ్ కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు అండగా ఉండాలన్నారు. తాజాగా నిర్వహించిన అన్ని సర్వేల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఆధిక్యత ఉందన్నారు. రహ్మత్‌నగర్ డివిజన్‌లో బస్తీల వారీగా నిర్వహించిన సర్వేల ఫలితాలను కేటీఆర్ కార్యకర్తలకు వివరించారు. పార్టీకి బలం ఉన్న ప్రాంతాలతో పాటు తక్కువ బలం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత ఎక్కువ ప్రచారం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయో అనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు.ఓటర్ జాబితాలో పేర్లు లేనివారిని వెంటనే చేర్చాలని సూచించారు. బోగస్ ఓట్లను గుర్తించేందుకు ఇంటింటికీ వెళ్లి చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, రహ్మత్‌నగర్ డివిజన్ ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాగంటి సునీతా గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యేలు పి.విష్ణువర్ధన్‌రెడ్డి, వినయ్ భాస్కర్, కార్పొరేటర్ దేదీప్యరావు, మైనార్టీ నేత సొహైల్ తదితరులు పాల్గొన్నారు.



## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ

**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లిలోని శివాజీ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం, స్వాతంత్ర్య సమరంలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్పూర్తిని స్మరించుకుంటూ ఆమె త్యాగాలు ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్పూర్తిని చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు రజక, ఎడ్లకాడి సూర్యం, గుమ్మడి కుమార్, ఉప్పల్ శ్రీను, కొంపల్లి జగదీష్ నేత, సునీల్, శేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎడ్లకాడి అనిల్, మహేందర్‌ముదిరాజ్, వెంకటరమణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి అధికారులు వస్తున్నారు

అయితే జీపీవోలుగా ఎంపికైన వారికి ప్రభుత్వం ఈ ఏడాది జూన్ 2న, ఆగస్టు 15న రెండు విడతల్లో నియామక పత్రాలు అందజేయాలని నిర్ణయించినా ముహూర్తం ఖరారుకాలేదు. అయితే రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణలో భాగంగా గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారిని జీపీవోలుగా నేరుగా ఎంపిక చేస్తారని భావించారు. అయితే విద్యార్హతల్లో నిబంధన, పాత సీనియారిటీ ఉండదని ప్రకటించడంతో చాలా మంది గతంలో పనిచేసిన వీఆర్వోలు ఆసక్తి చూపలేదు. ప్రస్తుతం ఎంపికైన వారికి ఈ నెల 5న నియామక పత్రాలు అందించేందుకు ముహూర్తం ఖరారు చేసింది. గత ప్రభుత్వం ఉన్నఫళంగా వీఆర్వో, వీఆర్ ఏ వ్యవస్థను రద్దు చేసింది. ఈ క్రమంలో గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది కొరతతో రెవెన్యూ రికార్డుల నిర్వహణ జిల్లా యంత్రాంగానికి కత్తిమీద సాములా మారింది. ధరణిలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు సరైన మాడ్యుల్స్ లేకపోవడంతో పాటు గ్రామీణ స్థాయిలో భూముల రక్షణ కూడా కరువైంది. ఆర్ఐలు ధరణితో పాటు భూభారతిలో వచ్చిన దరఖాస్తుల విచారణకు సమయం కేటాయిస్తున్నారు. మిగతా పనిని నిర్వహించడంలో జాప్యం జరుగుతోంది. రెవె న్యూ సదస్సుల్లో జిల్లా పరిధిలో దరఖాస్తులు తీసుకోగా, ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో అర్జీల పరిష్కారం కావడంలేదు. ఈ నేపథ్యంలో గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి పలు రెవె న్యూ సంఘాలు విన్నవించాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెవెన్యూ వ్యవస్థలో మార్పులు, చేర్పులు ఉంటాయని ప్రకటించింది. ప్రభుత్వం ముందుడుగు వేసి జీపీవో వ్యవస్థను పునరుద్ధరించింది. జిల్లాలో భువనగిరి, చౌటుప్పల్ డివిజన్ల పరిధిలో 17మండలాలు ఉన్నాయి.

# శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న 80 సంవత్సరాల వృద్ధురాలు కు అరుదైన శాస్త్ర చికిత్స అందించి కాపాడిన యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్డు ప్రాంతానికి చెందిన 80 సంవత్సరాల వృద్ధురాలు శ్రీమతి మేదరపు జానికమ్మ శ్వాసకోశ వ్యాధి మరియు గుండె సంబంధిత సమస్యలు తీవ్రమైన పొడి దగ్గు శరీర నొప్పులు కరోనరీ ఆర్టరీ వ్యాధి డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2 రక్తపోటు మరియు బ్రోన్సియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో బాధపడుతు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ను సంప్రదించగా యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించింది విజయవంతంగా ఆమె ప్రాణాలు కాపాడమని బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్లో సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ బి విశ్వేశ్వరన్ పేర్కొన్నారు . హాస్పిటల్ లో జాయిన్ అయిన అప్పటికి పేషేంట్ పరిస్థితి క్లిష్టంగా ఉందని , అధిక రక్తపోటు , కీటోన్లతో రక్తంలో చక్కెర స్థాయిలు అనియంత్రంగా మరియు హైపోకలేమియా సమస్యలు ఉన్నాయని 2%ఐ% ఎకో ఏ బి సి సీటి థొరాక్స్ సహా అవసరమైన పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల పైభాగం మరియు నోడ్యులర్ పరేన్అమల్ అస్పష్టత రెండింటిలోనూ తేలికపాటి సెంట్రలోబ్యులర్ ఎంఫిసెమాటస్ మార్పులను ఇన్ఫెక్టివ్ కారణాన్ని సూచిస్తున్నట్లు వెల్లడించాలని అన్నారు . ఆమెకు అధునాతన పల్మనరీ మరియు కార్డియాక్ కేర్ అందించబడిందని ఇందులో ఐ వి యాంటీబయాటిక్స్ నెబ్యులైజేషన్ నాన్-ఇన్వాసివ్ వెంటిలేషన్ హైపర్ టెన్షన్ కోసం ఎన్ టి జీ ఇన్ఫ్యూషన్ ఇన్సులిన్ ఇన్ఫ్యూషన్ మరియు పొటాషియం కరెక్షన్ ఉన్నాయి అని పల్మనాలజీ కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ బృందాల నుండి మల్టీడిసిప్లినరీ మద్దతుతో పేషేంట్ స్థిరమైన మెరుగుదల చూపించారు మరియు ప్రస్తుతం క్లీనికల్గా స్థిరమైన ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు అని తెలిపారు . పేషేంట్ ఒకేసారి వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నందున ఈ కేసు సంక్లిష్టమైనదని . సకాలంలో చికిత్స అందించడం అధునాతన పల్మనరీ కేర్ మరియు కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్తో సహకార ప్రయత్నాల ద్వారా మేము ఆమె పరిస్థితిని స్థిరీకరించగలిగాము . తీవ్రమైన అనారోగ్యం ఉన్న పేషేంట్లకు చికిత్స అందించడంలో బహుళ విభాగ విధానం యొక్క ప్రాముఖ్యత ఈ పేషేంట్ కోలుకోవడం ద్వారా తెలుస్తుందని




అన్నారు . గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్ సోమాజిగూడ మరియు మలక్పట్ హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ . వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు . చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది . పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది . అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది . యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సట్ స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది . భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది . సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది .

# నర్సాపూర్ బివిఆర్ఐటి లా విదేశీ విద్యా అవకాశాలు- పాస్పోర్ట్ మేళా

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 10:** బి.వి. రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గ్లోబల్ ఎడ్యుకేషన్ కెరీర్ ఫోరమ్ తో కలిసి, 2026 మరియు 2027 బ్యాచ్ల విద్యార్థుల కోసం అంతర్జాతీయ విద్యా ప్రదర్శన మరియు పాస్పోర్ట్ మేళాను విజయవంతంగా నిర్వహించింది. విద్యార్థులకు విదేశీ విద్యా అవకాశాలను అందించడం మరియు పాస్పోర్ట్ పొందే ప్రక్రియను సులభతరం చేయడం మే ఈ మేలా లక్ష్యం అని నిర్వాహకులు ప్రిన్సిపాల్ బివిఆర్ఐటి డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మీ ప్రసాద్ శ్రీ కే వి విష్ణు రాజు లు అన్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్డమ్, మరియు జపాన్ దేశాల నుండి ప్రముఖ విశ్వవిద్యాలయాలు పాల్గొన్నాయి. ప్రవేశ విధానాలు, స్కాలర్షిప్లు, అకడమిక్ ప్రోగ్రామ్లు, అంతర్జాతీయ కెరీర్ అవకాశాలు వస్తాయని తెలిపారు. విద్యార్థుల కొరకు పాస్పోర్ట్ మేళా కళాశాలలోనే పాస్పోర్ట్ కోసం నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా బివిఆర్ఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే మాట్లాడుతూ.. విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో నేరుగా సంప్రదించే అవకాశం కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేస్తున్నట్లు తెలిపారు. కళాశాలలోనే పాస్పోర్ట్ కోసం నమోదు చేసుకునే అవకాశం కల్పించడం ద్వారా విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. శ్రీ కే వి విష్ణు రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు కన్సల్టెన్సీలను ఆశ్రయించకుండా, కళాశాల ద్వారానే ఉన్నత విద్య మరియు ఉద్యోగావకాశాల గురించి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉత్సాహభరితమైన పాల్గొనడం మరియు కళాశాల యొక్క ప్రోత్సాహంతో ఈ అంతర్జాతీయ విద్యా ప్రదర్శన విజయవంతమైంది. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, విభాగాధిపతులు, డీన్స్, శ్రీ సతీష్ చంద్ర పరుచూరి డైరెక్టర్, ఇండస్ట్రీ రిలేషన్స్, డాక్టర్ బంగార్రాజు ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్, శ్రీమతి ప్రణిత కార్యక్రమ నిర్వాహకులు బాపిరాజు కళాశాల మేనేజర్, సురేష్, ఎ ఓలు పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(ఊరుకొండ):** ఊరుకొండ మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన నాదిరి బీరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి భార్య రాములమ్మ, కుమారుడు నిరంజన్, టైగర్ జంగయ్య, మద్దూరి బాలస్వామి, మ్యాకల సత్తయ్య, నాదిరి రాములు, ఇద్దయ్య, బీర్ల బీరయ్య, మ్యాకల శేఖర్, నాదిరి జగయ్య, బంగారు, బీర్ల బంగారు, నాదిరి మల్లయ్య, మాధవ్, కావలి చిన్నయ్య, కట్ట రాములు తదితరులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన జగద్గిరిగుట్ట ఐలమ్మ సంఘం నాయకులు

- ఐలమ్మ విగ్రహాలు జాతి ఐక్యతకు చిహ్నాలు
- చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి
- జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** నవాబుల నిరంకుశ పాలనకు, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట ఐలమ్మ సంఘం పిలుపుమేరకు జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుపుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చిట్యాల ఐలమ్మ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగ స్థానిక కార్పొరేటర్ కొలకుల జగన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి రజక కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహోన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామగుండం నాగరాజు, మైలారం రాజు, చంద్రమౌళి, మల్లయ్య, కే.సతీష్, ఆర్. ప్రసాద్, రాజు, సిహెచ్ రా జు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహ నిరతికి నిదర్శనం మొహమ్మద్ ప్రవక్త






- కల్వకుర్తి సీఐ నాగార్జున

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఐక్యమత్యం స్నేహ నిరతికి మొహమ్మద్ ప్రవక్త నిదర్శనమని కల్వకుర్తి సీఐ నాగార్జున అన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని అల్విజాన్ కమిటీ సభ్యులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అల్విజాన్ మస్జిద్ లో ముస్లీం యువకులు ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించి పట్టణ ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ఊరేగింపులో వేలాది మంది ముస్లీం సోదరులు పాల్గొన్నారు. అనంతరం మొహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని ఆవాస్ కమిటీ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సీఐ నాగార్జున, మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, ఎడ్మ సత్యం లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో ఆరోగ్యవంతంగా ఉన్న 63 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకను పురస్కరించుకొని అల్విజాన్ మస్జిద్ కమిటీ, ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో పయనించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రక్త దానం ద్వారా సమాజానికి అండగా నిలవాలని ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడానికి మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజా సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ అనునిత్యం నిర్వాహకులకు తోడ్పాటునందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో దాదాపు 5వేల మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తాహేర్అలీ, అఖిల్, మహమూద్, రఫీ, బురాన్, గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మాధవరెడ్డి, కృష్ణదేవ, కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహెద్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఆవాస్ కమిటీ జిల్లా కన్వీనర్ సలీం, నాయకులు మక్బూల్, ఇంతియాజ్ ఖాన్, అంజద్ ఖాన్, ఖాదర్, సుభాని, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పోరేటర్ మందడి శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా వసంత నగర్, 5వ ఫేస్, 6వ ఫేస్ నందు పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం వార్డ్ ఆఫీస్ మరమ్మతులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో కెసిఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని దాదాపు 80 శాతం పనులు పూర్తి చేసుకోగలిగామని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మహిళనాయకులు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

- నిజాం నిరంకుశ పాలనకు దొరల పెత్తనానికి వ్యతిరేకంగా వీర వనిత చాకలి ఐలమ్మ
- కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిరంతరం అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం అని కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శేరి సతీష్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె కేవలం ఒక వ్యక్తి కాదు, నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటానికి ప్రతీక. ఆమె ధైర్యసాహసాలు, పోరాట పటిమ తరతరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. 1940ల కాలంలో దొరల అరాచకాలకు వ్యతిరేకంగా నిలబడడం అనేది సామాన్య విషయం కాదన్నారు. అప్పుడు ఆమె చూపిన తెగువ, పోరాట స్ఫూర్తిని మనమంతా స్మరించుకోవాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకురాలిగా, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పోషించిన పాత్ర అద్భుతం అన్నారు. తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవడానికి, ధాన్యాన్ని దొర దోచుకోకుండా ఆమె చేసిన తిరుగుబాటు తెలంగాణ ప్రజల పోరాటాలకు ఊపిరిపోసిందన్నారు. ఈ పోరాటం తెలంగాణ ప్రజల్లో ఒక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు. చాకలి ఐలమ్మ జీవితం మనకు ఒక సందేశాన్ని ఇస్తుందని, అన్యాయం జరిగినప్పుడు, అణచివేత ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ పోరాడాలని సూచించారు. ఆమె పోరాట స్ఫూర్తిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక ఆమె వంటి వీర వనితల త్యాగాలు ఉన్నాయని, వారి ఆశయాలను మనం కొనసాగించాలని కోరారు. ఆమె స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడడానికి మనం సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

# ఆల్విన్ కాలనీలోని కాలి స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నం

- స్థానిక ప్రజల ఫిర్యాదుతో స్పందించిన హైడ్రా
- భారీ బందోబస్తు మధ్య ప్రభుత్వ స్థలం చుట్టూ కంచే నిర్మించిన హైడ్రా
- హర్షం వ్యక్తం చేసిన స్థానిక సంక్షేమ సంఘం నాయకులు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలని సెకండ్ ఫేస్ లో హైడ్రాధికారులు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వేట సాగించారు. కూకట్ పల్లి మండలం ఆల్విన్ కాలని లాస్ట్ బస్టాప్ లో ఉన్న సర్వే నంబర్ 276 లోని రెండు ఎకరాల ముప్పై ఆరు గుంటల కాళి స్థలం కబ్జాకు గురవుతుందని, సంక్షేమ సంఘం ఫిర్యాదుతో కాళీ స్థలం చుట్టూ హైడ్రా ఇన్స్పెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తుతో వచ్చిన హైడ్రా సిబ్బంది కోర్టు వివాదంలో ఉన్న కాళీ స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, స్థలం ఖాళీ గా ఉండటంతో అక్రమ పార్కింగ్ కు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారిపోయిందని పలు మార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఈ స్తలం కోర్టు వివాదంలో ఉందని, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో హైడ్రా అధికారులను ఆశ్రయించడం వలన అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేస్తున్నారని తెలిపిన సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కలిసిన బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. అదేవిధంగా రాబోయే బతుకమ్మ పండుగ, దసరా పండుగకు కావాల్సిన ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక చవితి నిమజ్జనానికి సకల సౌకర్యాలతో, శాంతియుతంగా జరిగినందుకు ధన్యవాదాలు తెలిపారు.



# రజక సంఘ అధ్యక్షుడు కలకోట సత్యం ఆధ్వర్యంలో

చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత, నిజాం రజాకార్ల అరాచకాలకు, నిరంకుశత్వానికి, బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ .. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గొల్లపల్లి మండలం కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు....కలకోట సత్యం. మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు.ఐదుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.ఆమె స్ఫూర్తితో మనమంతాముందడుగు వేయల్సి ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు మండలం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ..

తహసిల్దార్ ఆజం అలీ..

**కేశం పేట, (క్రైమ్ మిర్రర్):** తొలి భూ పోరాటంలో ముందుండి నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని తహసిల్దార్ ఆజం అలీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రజక సంఘం అధ్యక్షుడు రాములు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని తహసిల్దార్ ఆజం అలీ, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎస్ఐ రాజ్ కుమార్, నాయకులు శ్రీధర్ రెడ్డి, జర్నలిస్టు ఆలుగొండ శ్రీనివాస్ లు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె పాత్ర వెలకట్టలేనిది,దేశ్ ముఖ్, భూస్వాములు, పెత్తందారులు, దొరలు ప్రజలను పట్టిపీడిస్తుంటే వారికి అండగా నిలబడి పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ కిష్టయ్య, సిఐటియు బేరి శ్రీను, కాంగ్రెస్ నాయకురాలు అనసూయమ్మ,రజక సంఘం సభ్యులు శ్రీనివాస్, సంతాపూర్ రాజు,వెంకటేష్, కుమార్, నరసింహ, లాలయ్య, శరత్, వెంకటేష్, నర్సింలు, కృష్ణయ్య, వెంకటయ్య, శేఖర్, కేశవులు, గిరి, శ్రీను, కృష్ణ, మహేష్, మల్లేష్, సాయిలు, రమేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటన్ని, మత రంగు పుస్తున్న మతోన్మాదలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారు

సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం

**బాలానగర్, సెప్టెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దిల్కుష్ నగర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవల సందర్భంగా చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఈ సత్యం హాజరై మాట్లాడుతూ సాయుధ పోరాటా చరిత్రను మతోన్మాద పార్టీ మతకోణంలో చూస్తూ మత రంగ పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని ప్రజలు తగిన బుద్ధి మతోన్మాదులకు చెప్పాలని అన్నారు. ఈ సాయిధ పోరాటంలో పాత్రలేని మతోన్మాదులు, మతకోణంలో చూస్తూ వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. సాయుధ పోరాటం 1946లో ప్రారంభమై స్వాతంత్రం అనంతరం 1951 వరకు సాయుధ పోరాటం జరిగిందని, ఈ చరిత్ర వాస్తవమని ఇలాంటి చరిత్రను వక్రీకరిస్తే తగిన బుద్ధి తప్పకుండా చెప్తామని అన్నారు. మతరంగు పూలుస్తూ రాజకీయ పబ్బం కోసం ఇలా వివరించడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. జానప నేని ప్రతాప్ రెడ్డి, ఇసునూరి రామచంద్ర రెడ్డి అరాచకాల కు వ్యతిరేకం గా వెట్టి చాకరికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని 10లక్షల ఎకరాలను భూస్వాముల నుండి స్వాధీనం చేసుకోని పేద ప్రజలకు పంపిణీ చేసింది ఎర్ర జెండానే అని అన్నారు. ఐదు సంవత్సరాల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఐదు సంవత్సరాలు జరిగితే నైజాం ప్రభుత్వం చేతిలో మరణించింది 1500 మంది అయితే సర్దార్ వల్లభాయ్ పటేల్ మిలిటరీ చేతిలో 2500 మంది



కమ్యూనిస్టు నాయకులు పేద ప్రజలని కాల్చి చంపేశారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యం నైజాం సర్కార్ ని ఓడిస్తే ఆ నైజాం రాజుకి రాజు ప్రముఖ్ (ప్రస్తుతం ఉన్నా గవర్నర్ లాగ) బిరుదు ఎందుకు ఇచ్చింది. అంటే విలీనం అయినట్లే గా చరిత్ర తెలవకుండా, చరిత్ర గురించి మాట్లాడడం మతోన్మాద బిజెపికి ప్రజలు తరిమి, తరిమి కొట్టె రోజు లు వచ్చాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ విజయ, మాధవి లత, నవీన గీత, సువర్ణ, పద్మ,జెరినా, రెహానా, మబ్బాన్, సునీత, నూర్జహాన్, చాన్ బేగం, రమాదేవి, చిన్నమ్మ, ధనుజ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాస్థ్ నారీ - శ్వసక్త్ పరివార్ అభియాన్ విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 10:** మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా, బలంగా నిలుస్తుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 'స్వాస్థ్ నారీ %-% శ్వశక్త్ పరివార్ అభియాన్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోస్వాస్థ్ నారీ %-% శ్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించుటకు గాను విస్తృత ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళల ఆరోగ్య రక్షణలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని పల్లె దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల పరిధిలోని ప్రతి మహిళకు ఈ వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు. మారిన జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు కారణంగా మహిళలు అధికంగా బీపీ, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, పిసిఒడి, రుతుక్రమణ సమస్యలు వంటి వ్యాధులకు గురవుతున్నారని, ఈ హెల్త్ క్యాంపుల ద్వారా రోగనిర్ధారణ జరిగితే వెంటనే తగిన చికిత్స, అవసరమైన మందులు అందించబడతాయని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య మహిళ, ఎన్‌సీడీ సెంటర్లు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని వివరించారు. %చీ%ప్రతి ఆయుష్ ఆరోగ్య మందిరంలో ఔషధ మొక్కలను వాటి పేర్లతో ప్రదర్శించి, మహిళలకు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. యుక్త వయసు గల మహిళలకు అవగాహన కార్యక్రమాల లో భాగంగా, పిసిఓడి, నెలసరి సమస్యలు మరియు మహిళా ఆరోగ్యంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే, అక్టోబర్ 1న జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ గారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులు సమన్వయంతో నిర్వహించబడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మహిళకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, పోషకాహార ప్రాధాన్యం, జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, శక్తివంతమైన కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా,మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీకాంత్, వైద్యులు మరియు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలి

■ ఫౌండర్ చైర్మన్ ఐదారి కలం నాగిళ్ళ శంకర్‌లి



**చందూరు, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ తల్లి వీర నారి సాయిధ రైతాంగ పోరాట యోధురాలు,సబ్బండ వర్గాల మేల్కొల్పు గాత్రం-చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగింపు గా 10 సెప్టెంబర్ బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చందూరు మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ రచయిత ఐదారి కలం నాగిళ్ళ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసినటువంటి వీరనారి చాకలి ఐలమ్మ త్యాగం మహోన్నతమైందని ఈ దేశ భూసంస్కరణలు తీసుకురావడంలో స్ఫూర్తిగా నిలిచినటువంటి చాకలి ఐలమ్మ నేటికి,రేపటికి ముందు తరాలకు స్ఫూర్తిగా నిలిచిందని. తెలంగాణ రాష్ట్ర రాజధాని ట్యాంక్ బండ్ పై 100 అడుగుల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చెయాలి అని డిమాండ్ చేశారు. గత 2006 నుండి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు నడుస్తున్నటువంటి సంఘం చాకలి ఐలమ్మ సంఘం చాకలి ఐల్లమ్మ పేరు యూనివర్సిటీకి పెట్టాలని కోరినటువంటి మొట్టమొదటి సంఘం అని చాకలి ఐలమ్మ జయంతులు వర్ధింతలు నిర్వహించాలని కోరడంలో ముందంజలో ఉందని ఈ రెండు నెరవేరాయని ఇంకా ఎన్నో డిమాండ్లతో కూడి ఉన్న చాకలి ఐలమ్మ సంఘం ఆమె స్ఫూర్తితో ముందుకెళ్లి నెరవేర్చే పదంలో ముందుకెళ్తామని తెలిపారు. అదేవిధంగా చాకలి ఐలమ్మ పేరుతో అవార్డులో పురస్కారాలు సంఘం గతంలో నే మొదలుపెట్టిందని రేపటి తరాలకు ప్రభుత్వం తరఫున అవార్డులు పురస్కారాలు ఉండాలని అన్నారు అదేవిధంగా చిత్రపటానికి పూలమాలలు వేసి మాడెలయా గుడి చైర్మన్ భూతరాజు దాశరథ ప్రారంభించగా ఈ కార్యక్రమానికి చందూర్ డిగ్రీ కాలేజ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, నలపరాజు సతీష్, ఐతరాజు మల్లేష్, బూతురాజు పాండు, సంగెపు మల్లేష్, శ్రీశైలం, నిరంజన్, నరేష్, రమేష్, శేఖర్ కారంగు గిరి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి పూలవర్తక సంఘం (సిఐటియు అనుబంధం) నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా కరెడ్ల నాగేశ్వరరావు, మహమ్మద్ ఖలీల్.







**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 10:** భద్రాచలం పట్టణంలో పూల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న వారందరూ కలిసి భద్రాద్రి, పూలవర్తక సంఘం (సిఐటియు అనుబంధం) ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. బుధవారం సిఐటియు కార్యాలయంలో జరిగిన పూల వ్యాపారస్తుల జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గమును 13 మంది సభ్యులతో ఎన్నుకోన్నారు. అధ్యక్షులుగా కరెడ్ల నాగేశ్వరరావు, కార్యదర్శిగా మహమ్మద్ ఖలీల్ కోశాధికారిగా భత్తుల రమాదేవి ఎన్నిక కాగా సలహాదారులుగా ఐత్తుల రంగారావు, సాయిబాబు గోరంట్ల కామేశ్వరరావు, అన్నం నాంచారయ్య అన్నం వెంకటేశ్వరరావు లతోపాటు సభ్యులుగా పొదిలి రూన్సీ అన్నం సత్యనారాయణ, పొదిలి కస్తూరి, గంగాధరి కృష్ణ మువ్వా దమయంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. అధ్యక్షులుగా సిఐటియు నాయకులు ఎం బాల నర్సారెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఎం.బాల నర్సారెడ్డి మాట్లాడుతూ పూలు అమ్ముకొని జీవిస్తున్న వారందరూ ఐక్యంగా సంఘం ఏర్పాటు చేసుకొని ముందుకు నడవడం శుభ సూచకమని అన్నారు. నూతనంగా ఏర్పాటైన కమిటీ పూల వ్యాపారస్తుల సమస్యలపై నిరంతరం కృషి చేయాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో కార్మికులు చిరు వ్యాపారులు పక్షాన సిఐటియు నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. పూల వర్తక సంఘం (సిఐటియు అనుబంధం) కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు నాయకులు గడ్డం స్వామి పూలవర్తక సంఘం వ్యాపారస్తులు నిమ్మగడ్డ రాజా, లంక శివ, సైదులు, భత్తుల ఆంజనేయులు, అలివేలు, గోరంట్ల సూర్యనారాయణ, అన్నెం నాగమణి, అనంతలక్ష్మి, భద్రాచలం, బసవరాజు, వెంకటరమణ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి ఉద్యోగులకు క్రీడలు: శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం

జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 10:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లోని కొత్తగూడెం ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ లో వార్షిక క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, ఇది వారి పనితీరును కూడా పెంచుతుందని చెప్పారు. క్రీడలలో పాల్గొనడం వల్ల సానుకూల దృక్పథం పెరుగుతుందని, ఇది వ్యక్తిగత జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవడానికి ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వివిధ స్థాయిల్లో జరిగే క్రీడా పోటీలలో పాల్గొని కొత్తగూడెం ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు షాలేం రాజు పిలుపునిచ్చారు.



# పేకాటరాయుళ్ల అరెస్ట్.. కేసు నమోదు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి పరిధిలోని యాదాద్రి హెూమ్స్ లో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో ఎస్సై-2 రాజశేఖర్.. సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి నరేష్, అజయ్, సంతు యాదవ్, విక్కీ, శ్రీను, అఖిల్ గౌడ్, సుమంత్ గౌడ్, శశాంక్, కృష్ణా రెడ్డి లను పట్టుకుని వారి వద్ద నుండి రూ. 1,44,458 లు నగదు, 9 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు భూమి పూజ



**చందూరు, క్రైమ్ మిర్రర్:** చందూరు మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 7వ సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు 22.09.2025న ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమములో గ్రామస్తులు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి స్ఫూర్తి: సిపిఐ

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నివృత్తి కోసం బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అనే రోజులలో నిజంకి వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు విప్లవ వనిత చాకలి ఐలమ్మ నేటి సమాజానికి యువతకు స్ఫూర్తిదాయకమని గౌతమ్ నగర్ డివిజన్ సిపిఐ నాయకులు కొనియాడారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జ్యోతి నగర్ దోబీ ఘాట్లో ని ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి సిపిఐ మండల సమితి నాయకులు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్ ,టి యాదయ్య గౌడ్, కాసర్ల నాగరాజు, బి యాదగిరి, కళాకారులు వి వెంకట చారి నాయకులు నిమ్మల నరసింహ, డి జంగయ్య, జి రాములు ,బి లింగం తదితరులు పాల్గొని ఐలమ్మ గ్రహానికి నివాళులర్పించారు.



# ఈనెల 14వ తేదీన అనాజిపురం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయండి

సిపిఎం పిలుపు

**భువనగిరి, సెప్టెంబర్ 10(క్రైమ్ మిర్రర్):** ఈనెల 14వ తేదీన అనాజిపురం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి మండల స్థాయి పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపు నిచ్చినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యుల క్లాసును జయప్రదం చేయాలని కోరుతూ గ్రామంలోని పార్టీ సభ్యులతో కలిసి " కరపత్రం " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అంజయ్య పాల్గొని మాట్లాడుతూ భువనగిరి మండల వ్యాప్తంగా ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పార్టీ సభ్యులకు అవగాహన కల్పించడానికి క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా మండలంలోని పలు గ్రామాలలో పేరుకపోయినా సాగునీరు, లింకు రోడ్లు, మురికి కాలువలతో పాటు, బస్వాపురం ప్రాజెక్టు పూర్తికి 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, సాగునీటి కాలువలు పూర్తి చేయాలని, మూసీ జల కాలుష్యం అరికట్టి గోదావరి జలాలు అందించాలని, చిన్నేరు వాగు పైన, నాగిరెడ్డిపల్లి జాతీయ రహదారి పైన, ఇంకా వివిధ గ్రామాల్లో ఉన్న కాలువలపైన బ్రిడ్జిల నిర్మాణం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి ఈ క్లాసులలో చర్చించి కర్తవ్యాలను రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ క్లాసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ బోధిస్తారని ఈ క్లాసులలో పార్టీ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ, అంజయ్య లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్, పార్టీ మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, గ్రామ శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశ్, కడారి కృష్ణ , గ్రామ నాయకులు తోటకూరి మల్లేష్, బొల్లెపల్లి స్వామి, గంగదారి వెంకటేష్, గంగనబోయిన బాల్ నర్సింహ, చేకూరి రాజు, నానాపురం నాగయ్య, కడారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 10(క్రైమ్ మిర్రర్):** తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకనిక చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ వర్ధంతి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని వెంకటేశ్వర సహకార సంఘం సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాటస్ఫూర్తిని చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. బహుజన చైతన్యానికి మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన గొప్ప వ్యక్తి ఐలమ్మ అన్నారు.. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణ, రాచకొండ రమేష్ బాబు రజక సంఘం మాజీ అధ్యక్షులు ఉప్పల రాజయ్య, ఉప్పల ముత్యాలు, ఏపూరి శివయ్య, చిలక రాజు సత్తయ్య, ఏపూరి నరసింహ, ఉప్పల అద్విక్, అన్విక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు

**చౌటుప్పల్,సెప్టెంబర్ 10(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల పట్టణ పరిధి తంగడపల్లి ముస్కు మధుసుదన్ రెడ్డి స్టేడియంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణ కేంద్రంలోని అంజనా సాయి మెడోస్ లోగల కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. బుధవారం కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గుత్త కవిత గోపాల్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 17 సంవత్సరాల విభాగంలో కబడ్డీలో జీ సాక్షి చరణ్య బిధాత్రి నిఖిల్ చరణ్ తేజ,శశాంక్,అభిలాష్ వాలీబాల్ లో రాజశేఖర్,వరుణ్ 14 సంవత్సరాల విభాగంలో కబడ్డీలో ప్రదీప్,ప్రేమ్ కుమార్,శివమణి,అక్షిత వాలీబాల్ లో మోక్షిత్,గోపీచంద్, ప్రణయ్ కుమార్ జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గుత్త కవిత గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్యంలోనే పిల్లలకు క్రీడల ఆసక్తి ఉండడం చేత మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉత్సాహంగా పోటీ తత్వం అలవర్చుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉంటారని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వీ రమేష్ వ్యాయామ ఉపాధ్యాయులు లింగస్వామి వి అనిల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గా 2వ సారి ఎన్నికైన దబ్బటి శేఖర్

**చౌటుప్పల్, సెప్టెంబర్10( క్రైమ్ మిర్రర్):** సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా 2వ సారి ఎన్నికైన దబ్బటి శేఖర్ ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా 2022 సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జులై 2024 సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా పనిచేశానని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఐదు సంవత్సరాలుగా నా వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నేను చేసిన సేవలను గుర్తిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా రెండవసారిగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి , ఉమ్మడి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని సమాచార హక్కు చట్టం -2005 గురించి అవగాహన కల్పిస్తానని సమాజ సేవ కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.



# చౌటుప్పల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలి

" ఎమ్మార్పీఎస్ డిమాండ్ "

ఎమ్మార్పీఎస్ యాదద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి-బోయ లింగస్వామి మాదిగ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 10(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలం లో టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటివరకు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి పదవి మాదిగ సామాజిక వర్గానికి ఒకసారి కూడా అవకాశం కల్పించలేదు టిఆర్ఎస్ పార్టీ మాదిగలను కేవలం ఓట్లు వేసే యంత్రాలు మాదిరిగానే వాడుకుంటున్నారు తప్ప పదవులకు అనర్హులుగా చూస్తున్నారు.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో మార్కెట్ కమిటీ ఎస్సీ రిజర్వేషన్ అయినప్పటికీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను చైర్మన్ ను చేయాలనా అని కనీసం చైర్మన్ ను కూడా ప్రకటించలేదు దయచేసి ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలి లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి మాదిగలు బుద్ధి చెప్పే విధంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరిస్తున్నం



# పైనంపల్లి సర్పంచ్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

సర్పంచ్ అభ్యర్థి మారగాని అంజయ్య

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన మారగాని అంజయ్య ఈసారి సర్పంచ్ బరిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు.పైనంపల్లి సర్పంచ్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అంటున్నారు. మరగాని అంజయ్య మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడుగా గ్రామ రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్నారు. పొంగులేటి వైసీపీలో పొంగులేటి ఎంపీగా గెలిచినప్పటి నుంచి



ఆయన అనుచరుడిగానే కొనసాగుతున్నారు. ఆ గ్రామంలో బీసీ సామాజిక వర్గం ఎక్కువగా ఉండటంతో బీసీ రిజర్వేషన్ అమలు అయితే బీసీ రిజర్వేషన్ కేటగిరిలో సర్పంచ్ గా బరిలో దిగేందుకు పావులు కదుపుతున్నారు. మంత్రి పొంగులేటి ఆశీస్సులు కూడా తనకే లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటూ సర్పంచ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో సర్పంచ్ గా అవకాశం వస్తే పైనంపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు స్థానంలో ఉంచుతానని మారగాని అంజయ్య తెలిపారు.